నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# కరీంనగర్

శనివారం 21 అక్టోబర్ 2023
SATURDAY, OCTOBER 21, 2023
KARIMNAGAR
పేజీలు : 16
PAGES

## కాంగ్రెస్‌ది రాష్ట్రానికో
# మ్యానిఫెస్టో

.. IVలో

కరీంనగర్: విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి గంగుల కమలాకర్



ఆ పార్టీ రంగులు మారుస్తూ రాజకీయం చేస్తున్నది

- ప్రజలను బురిడీ కొట్టించే ప్రయత్నం చేస్తున్నది
- కర్ణాటకలో ఏ ఒక్క హామీని అమలు చేయలేదు?
- రాహుల్ పర్యటనలో చెప్పినవన్నీ అబద్ధాలే
- అభ్యర్థులను ప్రకటించకుండానే ప్రచారం చేసిన మొదటి నేత ఆయనే
- కాళేశ్వరంపై అన్ని కట్టుకథలే
- రాసి ఇచ్చిన స్క్రిప్టు చదివారే తప్ప వాస్తవాలు తెలుసుకోలేదు
- నగరంలో మీరు నడిచిన రహదారిని చూస్తే మా అభివృద్ధి ఏమిటో తెలుస్తుంది

రాహుల్‌గాంధీపై మంత్రి గంగుల కమలాకర్ మండిపాటు

కాంగ్రెస్ రంగులు మారుస్తూ రాజకీయం చేస్తున్నది. రాష్ట్రానికో మ్యానిఫెస్టో ప్రకటించి, ప్రజలను బురిడీ కొట్టించే ప్రయత్నం చేస్తున్నది. కర్ణాటకలో ఇచ్చిన ఐదు హామీల్లో ఒక్కటీ అమలు చేయలేదు. ఇప్పుడు రాహుల్ గాంధీ పర్యటనలో పచ్చి అబద్ధాలు చెప్పారు. ఆయన పర్యటించిన రోడ్డు పొడవునా అభివృద్ధి కనిపించలేదా..? నగరంలో నడిచిన రోడ్లను చూసినా తెలుస్తుంది. వీటిని విస్మరించి.. ఆచరణకు సాధ్యం కానీ హామీలు ఇస్తూ.. తెలంగాణ ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారు. కాళేశ్వరం ఎత్తిపోతలపై అసత్య ఆరోపణలు చేశారు. ప్రజలు వాస్తవాలు గమనించాలి. తెలంగాణను అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతున్న బీఆర్ఎస్ కావాలో..? లేక తెలంగాణ వెనుక బాటు కారణమైన కాంగ్రెస్, బీజేపీ కావాలో..? ఆలోచించాలి. మాయమాటలు నమ్మితే మోసపోతం. గోసపడుతం.

**- కరీంనగర్‌లో మంత్రి గంగుల కమలాకర్**

# ₹400కే గ్యాస్ సిలిండర్



## ఆడబిడ్డలకు బీఆర్ఎస్ వరం



- పేద కుటుంబాల కోసం సీఎం కేసీఆర్ సంచలన నిర్ణయం
- అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామని మ్యానిఫెస్టోలో ప్రకటన
- మహిళల్లో హర్షాతిరేకాలు
- తమ గోస తీరుతుందని ఆనందం
- ఉమ్మడి జిల్లాలో 8 లక్షల కుటుంబాలకు ప్రయోజనం

వంట గ్యాస్ ధర పెంపుతో కేంద్రం సామాన్యుల నడ్డి విరుస్తున్నది. అడ్డూఅదుపు లేకుండా పెంచుతూ భారం మోపుతున్నది. పదేండ్ల పాలనలో సిలిండర్ రేటును దాదాపుగా మూడింతలు చేయగా, మళ్లీ కట్టెల పొయ్యిపైనే ఆధారపడాల్సిన దుస్థితి ఏర్పడింది. ఆడబిడ్డలు ఎన్నిసార్లు రోడ్డెక్కి ఆందోళన చేసినా, విజ్ఞప్తులు చేసినా కేంద్రం పట్టించుకోకపోవడంతో అధినేత కేసీఆర్ విప్లవాత్మక నిర్ణయం తీసుకున్నారు. ఎవరూ ఊహించని విధంగా పేదలకు ₹400కే గ్యాస్ సిలిండర్‌ను ఇస్తామని ఈ నెల 15న తన ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించారు. అదే విధంగా అక్రిడిటేషన్ ఉన్న జర్నలిస్టులకు కూడా అదే ధరకు అందిస్తామని చెప్పారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇది అమలు కానుండగా, ఉమ్మడి జిల్లాలో దాదాపు 8 లక్షల కుటుంబాలకు ప్రయోజనం చేకూరనున్నది. దీనిపై ఎక్కడా చూసినా జోరుగా చర్చ జరుగుతుండగా, మహిళాలోకం హర్షం వ్యక్తం చేస్తున్నది. సీఎం కేసీఆర్ చాలా మంచి నిర్ణయం తీసుకున్నారని, ఇక తమ గోస తీరుతుందని ఆనందం వ్యక్తం చేస్తున్నది.

**- కరీంనగర్, అక్టోబర్ 20 (నమస్తే తెలంగాణ)**

### బండ భారం తగ్గుతుంది

పదేండ్ల నుంచి కేంద్రం గ్యాస్ భారం కొంత పెంచింది. 300 రూపాయల సిలిండర్‌ను రూ.వెయ్యికిపైగా చేసింది. సగటు ఒక మధ్యతరగతి కుటుంబానికి నెలకు ఒక సిలిండర్ అవసరం ఉంటుంది. ఇలాంటి క్రమంలో ప్రతి కుటుంబానికి వచ్చే ఆదాయంలో గ్యాస్ భారం ఎక్కువవుతుంది. ఈ పరిస్థితిని గుర్తించిన సీఎం కేసీఆర్ ఎన్నికల మ్యానిఫెస్టోలో రూ.400కు గ్యాస్ అందజేస్తామని ప్రకటించడం ఎంతో ఆనందమైన విషయం. ఏ విషయంలో చూసినా మహిళలను ఆడబిడ్డల్లా ఆదరిస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇంటికి పెద్దన్నలా ఉంటున్నారు. ఇలాంటి నిర్ణయాలను మహిళలు స్వాగతిస్తారు. ఒక కుటుంబలో మహిళల కష్టం తెలిసిన వ్యక్తిలా, ఇలాంటి పథకాలు సామాన్యులకు ఎంతో ఉపయోగపడతాయి.



**- జిల్లెల శైలజ, సంతోష్‌నగర్ (కరీంనగర్)**

.. 2లో

## పూర్తైన మొదటి దశ
# ర్యాండమైజేషన్

- కలెక్టర్ సమక్షంలో ఆన్‌లైన్‌లో నిర్వహణ
- నేడు డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు ఈవీఎంల తరలింపు

.. IVలో

## హుజూరాబాద్ గడ్డ..
# కేసీఆర్ అడ్డా

ఇక్కడ ఎగిరేది గులాబీ జెండానే

.. 12లో

- బీఆర్ఎస్ సెంచరీ ఖాయం
- ఈటల రాజీనామా తర్వాత ₹300 కోట్లతో అభివృద్ధి చేశాం
- నాకు నటించడం చేతకాదు.. నేను ఏదైనా ముక్కుసూటిగా మాట్లాడుతా
- నియోజకవర్గ అభివృద్ధే నా లక్ష్యం
- గోబెల్ ప్రచారం నమ్మద్దు
- పనిచేసే వాళ్లను ఆదరించాలి
- హుజూరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి



హుజూరాబాద్‌టౌన్: సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ప్రభుత్వ విప్ పాడి కౌశిక్‌రెడ్డి

## పీవీని అవమానించింది
# కాంగ్రెస్సే



కరీంనగర్: మాట్లాడుతున్న మేయర్ సునీల్‌రావు

- రాహుల్‌గాంధీ క్షమాపణ చెప్పాల్సిందే
- ఉమ్మడి జిల్లాలో ఆ పార్టీకి ఒక్క సీటు రాదు
- కేసీఆర్ లేకపోతే తెలంగాణ వచ్చేదా..?
- నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు

.. 4లో



రామడుగు : వెదిర చావడివద్ద వృద్ధులను ఓటు అడుగుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సుంకె రవిశంకర్

## కేసీఆర్‌కు ఓటేసి అండగా నిలుద్దాం

- మీ మధ్య ఉండే ఈ మట్టిబిడ్డను ఆశీర్వదించండి.. మరింత అభివృద్ధి చేస్తా • కాంగ్రెస్ మాటలు నమ్మితే గోసపడుతం
- చొప్పదండి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సుంకె రవిశంకర్
- రామడుగు మండలంలో ఇంటింటా ప్రచారం

.. 12లో